# మనో నిబ్బరం కోల్పోవద్దు

• కోవిడ్ రోగులకు ఇదే నా సలహా • 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రముఖ మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ఎన్ఎన్ రాజు

**కోవిడ్... రోగుల్ని, ఆరోగ్యవంతుల్ని కలవరపెట్టి కుటుంబాలను మానసిక అల్లకల్లోలానికి గురిజేస్తున్నది. తెలియని భయం మనిషిని వెంటాడుతోంది. రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కోవిడ్ రోగులు మానసిక ఒత్తిడి నుంచి ఎలా బయటవ డాలి? సాధారణ స్థితికి చేరుకోవాలంటే మానసిక ఆలోచనలు ఎలా వుండాలి? అనే విషయాలను ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ఎన్ రాజు ప్రజాశక్తికి వివరించారు. ఆ విషయాలు ఆయన మాటల్లోనే...**



మెదడులో కలిగే మార్పులు వల్ల కూడా కొన్ని మానసిక ఇబ్బందులు బయటపడుతున్నాయి. చుట్టు పక్కలవాళ్లు పడుతున్న బాధలు, ఇబ్బందులు చూడ్డం,నిన్నటి వరకు మనతో కలిసుండే వాళ్ల కళ్లముందే మాయమవుతుంటే విపరీత ఆందోళన మొదలవుతోంది. నాకు కోవిడ్ అలా వస్తుందేమో? నేను కూడా అలా అయిపోతానేమో? వస్తే పిల్లలేమవుతారు? కుటుంబం ఏమవుతుంది? అనే సమస్యలతో బాధపడుతున్న వారిప్పుడు పెరుగుతున్నారు. చిన్న దగ్గు, జలుబు, జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, గుండెదడ, గుండెలో, కడుపులో మంట ప్రతిదానికీ అతిగా ఆలోచించడం వల్ల ఏర్పడుతున్న భయాలివి.

వైద్యులు తెలిపే సమాచారం కన్నా ప్రచార, ప్రసార సాధనాలను అనుసరిస్తున్నారు. నెట్‌లో సమాచారం వెతుకుతున్నారు. ఇవి చూసి అనవసరమైన అనుమానాలు, భయాలతో సైకియాట్రిస్ట్‌ల వద్దకు వస్తున్న వారిసంఖ్య పెరుగుతోంది. ఈ అనవసర భయాలు వల్ల ఆందోళన, దిగులు కలుగుతోంది. దిగులు వల్ల ఉత్సాహం లేకపోవడం, ఏ పనిచేసినా దృష్టి లేకపోవడం, ఎవరి వల్లనైనా కోవిడ్ వస్తుందన్న అనుమానంతో భయం పెంచుకోవడంతో పనిపై కేంద్రీకరణ తగ్గుతుంది. దిగులు వల్ల ఏకాగ్రత వుండదు. ఏకాగ్రతలేకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గుతుంది. చిరాకు, కోపం పెరుగుతుంది. ప్రశాంతంగా వుండే మనిషి ఒక్కసారిగా చిరాకు పడుతుంటారు. పిల్లలైతే వస్తువులు విసిరేయడం, ప్రతీదానికి గొడవపెట్టడం జరుగు తోంది. కుటుం బాల్లో కొత్త సమస్యలు ఏర్పడుతు న్నాయి. చిన్న సమస్యలు, విమర్శలను కూడా తట్టుకోలేకపోవడం, తీవ్రంగా ప్రతిస్పందించ డంతో గొడవలు ఆరంభమవు తున్నాయి. భార్య,భర్తలు కొట్టుకోవడం, మాట్లాడు కోకపోవడం వంటివి చోటుచేసుకుంటున్నాయి. సెక్సువల్ సమస్యలు కుటుంబాల్లో ఏర్పడుతున్నాయి. బయటకెళ్లి తిరిగిరావడంతో వారివల్ల తనకు కరోనా వస్తుందన్న అనుమానంతో సెక్స్‌పరమైన సమస్యలు భార్య,భర్తల్లో పెరుగుతున్నాయి.

**కోవిడ్ రోగుల్లో ప్రత్యక్ష సమస్యలు.. పరోక్ష ఇబ్బందులు**

తాను బాగానే వున్నాను కదా? బయటకే వెళ్లలేదు కదా? అయినా నాకు కరోనా ఎలా వచ్చింది? ఎవరి వల్ల వచ్చింది? ఊహించుకోవడంతో ఆందోళన ప్రారంభమ వుతుంది. తరువాత భయం పెరుగుతోంది. ప్రపంచంలో ఏ వైద్యమైనా తన కాళ్లకు దగ్గరకు తెచ్చుకోగలిగిన మనుషులకే దిక్కులేనప్పుడు ఫీజు చెల్లించి ఆస్పత్రికి వెళ్లలేని నన్నెవరు చూస్తారు? అనే భావాలతో దిగులు, ఆందోళన, చిరాకుపడి ఆత్మహత్యల వైపు ఆలోచిస్తున్నారు. నేను బతికినా ఒకటే... చనిపోయినా ఒకటే... అన్న భావనలతో కొందరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.

ఉద్యోగ, ఉపాధి మార్గాలు మూసుకుపోవడంతో ఆదాయాలు, వ్యాపారాలు పడిపోయిన వారెక్కువగా మానసిక ఆందోళనతో బాధపడుతు న్నారు. ఏమి చేయాలో, ఎలా బతకాలో తెలియక కుమిలిపో తున్నారు. ఆర్థిక సమస్యలు పెరగడంతో సామాజిక, సాంఘిక, మానసిక సమస్యలు ముందు కొస్తున్నాయి. కొందరు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. నిద్రలేక పోవడం వల్ల తాగడం, గంజాయి తీసుకోవడం, ఇంజక్షన్లు, మాత్రలు వేసుకొని మత్తుకు అలవాటుపడ్డంతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి.

**అధ్యయనాలు ఏం చెబుతున్నాయి**

కోవిడ్ ఆరోగ్య సమస్యలనేకాదు, మానసిక సమస్యలనూ సష్టిస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ అధ్యయనంలో వెల్లడైంది. వైరస్ మెదడుపై ప్రభావం చూపడంతో నిద్రలేమి, మనోవ్యథ, కుంగుబాటు, ఒత్తిళ్లు, ఆదుర్దా, ఆందోళన, గందరగోళం వంటి మానసిక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నట్లు గుర్తించింది. కోవిడ్ నుంచి కోలుకున్న వారిలోనూ, ప్రాణాపాయం నుంచి బయటపడ్డ వారిలోనూ ఈ మానసిక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నట్లు పేర్కొంది. ఏ వైరల్ ఇన్ఫెక్షన్ అయినా లంగ్స్, హార్ట్స్, కిడ్నీపై ఎలా ప్రభావం చూపుతుందో, మెదడుపై కూడా అటువంటి ప్రభావమే చూపుతోంది.

ఇతరులతో పోలిస్తే కుంగుబాటు, ఒత్తిళ్లు వంటి మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి 65 శాతం కోవిడ్ సోకే అవకాశాలెక్కువని పరిశోధనల్లో తేలింది. కరోనా కారణంగా ఏర్పడిన మానసిక అనారోగ్యంతో కొందరిలో చిత్తవైకల్యం, మెదడు సరిగా పనిచేయక పోవడం వంటి తీవ్ర సమస్యలూ ఎదురయ్యే అవకాశాలున్నట్టు బ్రిటన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్ హారిసన్ చెబుతున్నారు.

కోవిడ్ మహమ్మారికి సంబంధించిన ఆందోళన, భయాల వల్ల ఇలాంటి మానసిక సమస్యలు కలుగుతుండొచ్చని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్ కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ మైఖేల్ బ్లూమ్‌ఫీల్డ్ తెలిపారు. కోవిడ్ కేంద్ర నాడీమండల వ్యవస్థపై ప్రత్యక్షంగా ప్రభావం చూపడం వల్ల ఇతర మానసిక సమస్యలు ఎక్కువవుతున్నాయని లండన్ కింగ్స్ కాలేజీ సైకియాట్రీ ప్రొఫెసర్ సైమన్ వెస్లీ అంటున్నారు.

**ఏం చేయాలి?**

మానసిక సమస్యలు తగ్గాలంటే అవగాహన పెంచుకోవాలి. అపోహలు తగ్గించుకోవాలి. సోషల్ మీడియా, టీవీల్లో ప్రయోజనరహితమైన ప్రచారం నమ్మకూడదు. ప్రజలను తప్పుదారిపట్టించడానికి సవాలక్ష శక్తులు సమాజంలో పనిచేస్తున్నాయి. సమస్యకు సరైన, శాస్త్రీయమైన అవగాహన ప్రతి ఒక్కరూ పెంచుకోవాలి. లేదంటే అటువంటి ఆలోచనలు, దృక్పథం పెంచే వ్యక్తుల సలహాలు తీసుకొని భయం పోగొట్టుకొని ధైర్యం పెంచుకోవాలి. కోవిడ్ వస్తే ఏం చేయాలి? రాకపోతే ఏం చేయాలి? అనేది ప్రతి కుటుంబంలో నిర్దిష్టమైన ప్రణాళిక వుండాలి. కోవిడ్ వస్తే వెంటనే ఏమి చేయాలనేది తెలుసుకుంటే దాన్ని అధిగమించడమెలా అనేది అర్థమవుతోంది. ప్రణాళిక ప్రకారం వెళితే భయం పోతుంది. కోవిడ్ వస్తే ఏం చేయాలనేది వారం నుంచి రెండు వారాల వరకు వైద్యం ఎలా తీసుకోవాలి? ఏ వైద్యున్ని సంప్రదించాలనేది ముందుగా ప్రణాళిక వేసుకొని అనుసరిస్తే భయం పోతోంది. అవసరమైతే సైక్రియాటిస్ట్, సైకాలజిస్ట్‌ను సంప్రదించి సలహా తీసుకోవాలి. మానసిక ఒత్తిళ్లు, కుంగుబాటుతో బాధపడే వారిలో రోగనిరోధక శక్తి తక్కువుంటుంది. ఆందోళన పోవాలంటే తనకు ఇష్టమైన సంగీతం, మ్యూజిక్, సేవల్లో భాగస్వాములు కావాలి. నలుగురితో కలిసివుండడం, ఒకరికిఒకరు సహాయపడ్డం వల్ల భయం పోతోంది.

ప్రజాశక్తి-విశాఖపట్నం ప్రతినిధి



సిపిఎం ఆధ్వర్యంలో గౌస్ మిత్రబృందాన్ని సత్కరిస్తున్న నేతలు

## మానవత్వం చాటుకున్న 'గౌస్' బృందం

- 450 కరోనా మృతదేహాలకు ఖననం
- బృందాన్ని సన్మానించిన సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కరోనా పేరు చెబితేనే సమాజం వణికిపోతున్న రోజులు.. మానవత్వం మంటగలిసిపోతున్న కాలం.. మానవత్వం ఇంకా బతికే ఉందన్న సత్యం అపుడప్పుడు కొందర్ని చూస్తే గాని అర్థం కాదు. ఈ కోవకు చెందిన వ్యక్తులే గౌస్ మిత్రబృందం. తిరుపతి నగరంలో ఇప్పటివరకూ 354 కరోనా మృతదేహాలను, మరో వందకు పైగా అనాథ శవాలను ఖననం చేశారు. ఈ మిత్రబృందాన్ని గురువారం సిపిఎం నాయకులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అధ్యక్షతన సభ జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ.. కరోనా కాలంలో గౌస్ బృందం చేస్తున్న సేవ వెలకట్టలేనిదన్నారు. కోవిడ్ -19 జెఎసి అధ్యక్షులు గౌస్ ప్రసంగిస్తూ మొదటి దశలో కరోనా మృతులను ఖననం చేస్తున్న తీరుతో చలించిపోయిన తాను కొందరు ముస్లిం యువకులతో కలిసి బృందంగా ఏర్పడి, ప్రభుత్వ అనుమతితో కరోనా మృతులను ఖననం చేయడం ప్రారంభించామన్నారు. విరాళాలతో రెండు అంబులెన్స్‌లను కొనుగోలు చేశామని,కేవలం డీజిల్ ఖర్చు తీసుకుంటూ కరోనా మృతులను వారి స్వస్థలాలకు తరలిస్తున్నామన్నారు. సిపిఎం నేతలు తమను గుర్తించి, గౌరవించడం తమకు ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని, మరింత సేవా దృక్పథంతో పనిచేస్తామని తెలిపారు. కోవిడ్ 19 జెఎసి సభ్యులు ఇస్మాయిల్, ఇమ్రాన్‌లు సైతం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు పాల్గొన్నారు.

## పరీక్షలు వాయిదా వేయాలి : కెఎ.పాల్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖ)

రాష్ట్రంలో టెన్త్, ఇంటర్ పరీక్షలను రెండు నెలలపాటు వాయిదా వేయాలంటూ గ్లోబల్ పీస్ ఇన్సిమేటివ్ అధ్యక్షులు కెఎ.పాల్ విశాఖ ఆశీల్‌మెట్టలోని తన ఫంక్షన్ హాల్‌లో గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా ఉధృతంగా ఉన్న పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహించడం సరికాదన్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
**Laurus Labs Limited**
CIN: L24239AP2005PLC047518
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531021, Andhra Pradesh
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana
Phone: +91 40 6659 4333; Fax: +91 40 6659 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**NOTICE OF RECORD DATE**

NOTICE is hereby given pursuant to the provisions of Section 91 of the Companies Act, 2013 and rules made thereunder and the Regulations 42 and 43 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that the Board of Directors at their meeting held on April 29, 2021 approved for the payment of 3rd interim dividend for FY 2020-21 @ 80 Paise (40%) per share of Face Value of Rs. 2/- each and "May 12, 2021"is fixed as "Record Date" for determining the eligibility of the Shareholders and the Dividend amount will be paid on or after May 19, 2021.
Further, the notice is also available on the website of the Company at www.lauruslabs.com.

By Order of the Board
For **Laurus Labs Limited**
Place: Hyderabad
Date: April 29, 2021
Sd/- **G.Venkateswar Reddy**
Company Secretary



విజయవాడలో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

## కరోనా రోగులను చేర్చుకోం

**కడపలో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్ణయం**

ప్రజాశక్తి - కడప అర్బన్

కరోనా రెండో దశ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కోవిడ్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం సూచించింది. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత జిల్లాలో ప్రైవేటు కోవిడ్ ఆస్పత్రులు కరోనా రోగులను చేర్చుకోబోమని బోర్డులు ఏర్పాటు చేశారు. కోవిడ్ రోగుల నుంచి ఎక్కువ మొత్తంలో ప్రయివేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నాయని అధికారులకు ఫిర్యాదు వెల్లువెత్తడంతో జెసి స్థాయి అధికారి బుధవారం ఆకస్మిక తనిఖీ వెళ్లారు. నగరంలోని రెండు ఆస్పత్రులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యాలు గురువారం స్థానిక ఐఎంఎ హాలులో సమావేశమయ్యారు. కరోనా రోగులకు ఇక చికిత్స అందించరాదని నిర్ణయం తీసుకున్నాయి. అధికారులు నిబంధనల పేరుతో కేసులు పెట్టడం, జరిమానాలు విధించడం వంటి వేధింపుల కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యాజమాన్యాలు ప్రకటించాయి. 'కరోనా రోగులను చేర్చుకోం' అనే బోర్డులను ఆస్పత్రి ఎదుట ఏర్పాటు చేశారు. ప్రయివేటు ఆస్పత్రుల నిర్వాకంతో కరోనా బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వయంగా డబ్బు పెట్టి వైద్యం చేయించుకుందామన్నా బెడ్ దొరకని పరిస్థితి ఏర్పడింది. కోవిడ్ బాధితుల ప్రాణాలతో చలగాటమాడుతున్న ప్రయివేట్ ఆసుపత్రులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో వేచి చూడాలి.

# సమస్యలు పరిష్కరించండి..

- విజయనగరం, విజయవాడలో పారిశుధ్య కార్మికుల ధర్నాలు

ప్రజాశక్తి-విజయవాడ /విజయనగరంటౌన్

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం, విజయవాడలో మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. వేతనాలు, హెల్త్ అలవెన్సు బకాయిలు చెల్లించాలని, కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించాలని నినాదలు చేశారు.

విజయవాడ గవర్నర్‌పేటలోని సివిఆర్ మున్సిపల్ స్కూల్ ఆవరణలో చేపట్టిన ధర్నాలో యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయి సత్యబాబు, ఎస్ జ్యోతిబాస్ పాల్గొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు యూనియన్ నాయకులు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స స్పందిస్తూ కార్మికులకు బకాయి పడిన రెండు నెలల వేతనాన్ని రెండు రోజుల్లోనే ఇప్పిస్తానని, ఎనిమిది మాసాల హెల్త్ అలవెన్స్‌ను మే మొదటి వారంలో అందజేస్తామని హామీ ఇచ్చారు. తొలగించిన 54 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకుంటామని నగర కమిషనర్ ప్రసన్న వెంకటేష్, నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి డాక్టర్ గీతాబాయి తెలిపారు. విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నాలో సిఐటియు నగర కార్యదర్శి ఎ.జగన్మోహన్ మాట్లాడుతూ కరోనా రెండో దశ విజృంభిస్తుండటంతో వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయని అన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ముందు వరుసలో ఉండే పారిశుధ్య కార్మికులు అనేక మంది కరోనా బారిన పడ్డారని తెలిపారు. కార్మికులకు కరోనా నుంచి రక్షణ కల్పించే మాస్కులు, శానిటైజర్లు, గ్లౌజులు అందించాలని, వేతన బకాయిలు, హెల్త్ అలవెన్స్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అప్పల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - కనగానపల్లి (అనంతపురం జిల్లా)

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా కనగానపల్లి మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... కోనాపురం గ్రామానికి చెందిన వడ్డే సంజీవ్(46)కు ఐదెకరాల పొలం ఉంది. ఇందులో వేరుశనగ సాగు చేసేవాడు. పంటల సాగు నిమిత్తం బ్యాంకులు, ప్రయివేటు వ్యక్తుల వద్ద రూ.5 లక్షల వరకు అప్పులు చేశాడు. ఐదేళ్లుగా వర్షాభావంతో పంట చేతికందకపోవడంతో అప్పులు తీర్చడం కష్టమైంది. దీంతో తీవ్ర ఒత్తిడికి గురైన ఆయన బుధవారం రాత్రి ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎంపి సోదరుడి ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - చిత్తూరు నగరం

మాజీ ఎంపి ఆదికేశవులునాయుడు సోదరుడు పారిశ్రామికవేత్త డి.కె.బద్రీనారాయణ ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి గురువారం మీడియాకు తెలియజేశారు. చిత్తూరు నగరంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు నివాసముండే ప్రాంతంలో నిందితులు పక్కా ప్రణాళికతోనే దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. నిందితులు సుమారు రూ.రెండు కోట్లు విలువజేసే బంగారు నగలు అపహరించారని బద్రీనారాయణ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

**Laurus Labs Limited**

**Regd.Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
**Corp.Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

**(CIN: L24239AP2005PLC047518)**

Extract of Audited Consolidated Financial Results of Laurus Labs Limited for the year ended March 31, 2021 and Unaudited Consolidated Financial results for the quarter ended March 31, 2021 which are prepared in compliance with Indian Accounting Standards.

(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended | Year ended |
|---|---|---|---|---|---|---|
| | | 31-Mar-21 | 31-Dec-20 | 31-Mar-20 | 31-Mar-21 | 31-Mar-20 |
| 1 | Total revenue from operations | 1,411.93 | 1,288.42 | 839.14 | 4,813.51 | 2,831.72 |
| 2 | Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items) | 401.17 | 364.16 | 126.74 | 1,301.11 | 293.61 |
| 3 | Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items) | 401.17 | 364.16 | 126.74 | 1,301.11 | 293.61 |
| 4 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) | 296.92 | 272.85 | 110.15 | 983.82 | 255.27 |
| 5 | Total Comprehensive Income for the period | 292.30 | 273.34 | 98.15 | 988.83 | 243.90 |
| 6 | Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items) attributable to: | | | | | |
| | i) Equity holders of the Company | 296.68 | 272.85 | 110.15 | 983.58 | 255.27 |
| | ii) Non-controlling interests | 0.24 | - | - | 0.24 | - |
| 7 | Total Comprehensive Income for the period attributable to: | | | | | |
| | i) Equity holders of the Company | 292.06 | 273.34 | 98.15 | 988.59 | 243.90 |
| | ii) Non-controlling interests | 0.24 | - | - | 0.24 | - |
| 8 | Equity Share Capital | 107.32 | 107.32 | 106.91 | 107.32 | 106.91 |
| 9 | Reserves (Excluding Revaluation Reserve and Non-controlling interests) as shown in the Audited Balance Sheet | | | | 2,490.23 | 1,662.86 |
| 10 | Earnings Per Share (Of ₹ 2/- each) | | | | | |
| | 1. Basic : ₹ * | 5.53 | 5.09 | 2.06 | 18.36 | 4.79 |
| | 2. Diluted : ₹ * | 5.50 | 5.07 | 2.06 | 18.28 | 4.79 |

* Not annualised for quarter ended. The equity shares of the Company of ₹ 10/- has been sub-divided into 5 equity shares of ₹ 2/- each w.e.f. September 30, 2020, accordingly EPS has been restated for all the periods presented.

**Notes :**

1. Additional information on Audited standalone financial results for the year ended March 31, 2021 and Unaudited financial results for the quarter ended March 31, 2021

(₹ in Crores)

| SL. No. | Particulars | Quarter ended | | | Year ended | Year ended |
|---|---|---|---|---|---|---|
| | | 31-Mar-21 | 31-Dec-20 | 31-Mar-20 | 31-Mar-21 | 31-Mar-20 |
| 1 | Total revenue from operations | 1,398.74 | 1,272.27 | 829.23 | 4,768.72 | 2,797.34 |
| 2 | Profit before tax | 396.38 | 356.92 | 128.95 | 1,274.63 | 304.48 |
| 3 | Profit after tax | 292.78 | 266.96 | 112.53 | 956.11 | 267.05 |
| 4 | Total Comprehensive Income for the period | 288.36 | 266.54 | 101.94 | 961.23 | 257.43 |

2. The above is an extract of the detailed format of Quarterly/Year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Year ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on April 29, 2021.

By order of the Board
For **Laurus Labs Limited**
Place: Hyderabad
Date : April 29, 2021
**Dr. Satyanarayana Chava**
Whole Time Director & Chief Executive Officer

## మాజీ ఎమ్మెల్యే చిట్టబ్బాయి కన్నుమూత

**ముఖ్యమంత్రి సంతాపం**

ప్రజాశక్తి-అమలాపురం



చిట్టబ్బాయి (ఫైల్ )

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకుడు కుడుపూడి చిట్టబ్బాయి (73) గురువారం మరణించారు. కరోనా బారిన పడిన ఆయన మూడు రోజుల క్రితం కాకినాడ సన్‌రైజ్ ఆసుపత్రిలో చేరారు. గురువారం ఉదయం పరిస్థితి విషమించ డంతో ఆయన తుదిశ్వాస విడిచారు. చిట్టబ్బాయి భార్య, కుమారునికి కూడా పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో వారు కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిట్టబ్బాయి మతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిట్టబ్బాయి పెద్ద కుమారుడు భరత్ భూషణ్‌కు సిఎం ఫోన్ చేసి పరామర్శించారు. చిట్టబ్బాయికి భార్య అరుణ, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిట్టబ్బాయి మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉండేవాడు. 2004లో ఎమ్మెల్యేగా టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. వైసిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరారు. వైసిపి జిల్లా అధ్యక్షునిగా పని చేశారు.

## ఏకాంతంగా కోదండరాముడి చక్రస్నానం



ప్రజాశక్తి - ఒంటిమిట్ట

కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన గురు వారం ఆలయంలోని రంగ మండ పంలో చక్రస్నానం (అవభథోత్సవం) నిర్వహించారు. కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో ఏకాంతంగా చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు కంకణ బట్టర్ రాజేష్ భట్టార్ ఆధ్వర్యంలో ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు పుణ్యాహవచనం, స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు నవకలశ స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా గంగాళంలో చక్రస్నానం నిర్వహించారు.

## కరోనా బాధితులకు మెరుగైన వైద్యమందించాలి

**సిపిఎం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబులు**

ప్రజాశక్తి - కడపఅర్బన్



కోవిడ్ వసతులపై నాయకులకు వివరిస్తున్న రిమ్స్ సూపరిటెండెంట్ ప్రసాదరావు

కరోనా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, కరోనా ప్రాథమిక లక్షణాలున్న వారందరినీ వార్డులో చేర్పించాలని సిపిఎం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబుల్ డిమాండ్ చేశారు. కడప రిమ్స్ హాస్పిటల్‌లో సిపిఎం రాయలసీమ సబ్ కమిటీ ప్రతినిధి బందం గురువారం పర్యటించింది. రిమ్స్‌లో కరోనా బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాలపై బృందం ప్రతినిధులు ఆరా తీశారు. బాధితులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ ప్రభుత్వం కరోనాపై పోరాటానికి ప్రకటనలేగానీ ఆచరణలో బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ఆక్సిజన్ అందించడంలో, పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందనారు. కరోనా వైరస్‌కు భయపడి కోవిడ్ వార్డులో వైద్య సిబ్బంది కూడా నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కరోనాతో చనిపోయిన వారి శవాలను కరోనా పేషంట్ల వద్దనే గంటల తరబడి ఉంచుతున్నారన్నారు. రిమ్స్‌లో కరోనా బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మనోహర్, దస్తగిరి రెడ్డి, సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) జిల్లా కార్యదర్శి ఓబయ్య ఉన్నారు.